క్లుప్తంగా

సీసీరోడ్డు నిర్మాణానికి భూమి పూజ



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజల చేస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 4 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి జమ్మలమడుగు చౌరస్తా వరకు 800 మీటర్ల మేర సీసీ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. సర్పంచ్ మెట్ల సరళ, ఉప సర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ గోపీనాథ్, వైఎస్సార్ సీపీ నాయకులు చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, గడ్డం వరప్రసాదరెడ్డి, నాగశేషారెడ్డి, జోళదరాశి సుబ్బరాయుడు, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

నేడు యర్రగుడిలో గడప గడపకు మన ప్రభుత్వం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని యర్రగుడిలో గురువారం మధ్యాహ్నం నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరవుతారన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆలయాభివృద్ధికి రూ.50,111 విరాళం



ఆలయ అభివృద్ధికి విరాళం నగదు అందిస్తున్న దాత పల్లెరాజేశ్వర్‌రెడ్డి

బనగానపల్లెరూరల్: మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి బుధవారం బత్తులూరుపాడుకు చెందిన పల్లె రాజేశ్వర్‌రెడ్డి రూ.50,111 విరాళాన్ని ఆలయ ఈఓ రామానుజన్‌కు అందజేశారు. ఈ మేరకు దాతను సన్మానించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ పీఆర్ వెంకటేశ్వరరెడ్డి, అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న మహిళలు

డోన్ : ఆశాఢ మాసం సందర్భంగా స్థానిక వేంకటేశ్వర ఆలయంలో గోదాదేవి, పద్మావతి అమ్మవార్లకు బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌శర్మ, రాముశర్మల ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల ఫలాలు, కూరగాయలతో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు గోరింటాకు పెట్టుకొని అమ్మవార్లకు అర్చనలు, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ గోష్టి గౌరవ అధ్యక్షురాలు సభ్యురాలు ఉష శ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోండి

బేతంచెర్ల: పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఐటీఐలో రెండవ విడత అడ్మిషన్ కోసం ఈనెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాజశేఖర్ బుధవారం తెలిపారు. ఎలక్ట్రీషన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ 2 సంవత్సరాలు, సీఓపీఓ సంవత్సరం కోర్సులు ఉన్నాయని, 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా వెల్డర్ 10వ తరగతి ఫెయిల్ అభ్యర్థులు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

సత్రం నిర్మాణానికి భూమి పూజ



అన్నదాన సత్రం నిర్మాణానికి భూమి చేస్తున్న దృశ్యం

బేతంచెర్ల: మండలంలో వెలసిన ముచ్చట్ల భ్రమరాంభ, మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో రూ. 20 లక్షలతో చేపట్టిన అన్నదానం సత్రం నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త యామసాని జగన్ మోహన్ రెడ్డి, వీర శైవలింగయాత్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల పెద్ద యాగంటయ్య, ఎర్రగుంట్ల నాగేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

నిరసన జ్వాల

కోవెలకుంట్ల: గ్రామ వలంటీర్ వ్యవస్థపై జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ వలంటీర్లు చేపట్టిన నిరసన జ్వాలలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. పవన్ వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం మండలంలోని కలుగొట్ల గ్రామంలో వలంటీర్లు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. కోవెలకుంట్ల– నంద్యాల ఆర్‌అండ్‌బీ రహదారిలోని బస్టాండ్ సమీపంలో రోడ్డుపై ధర్నా నిర్వహించారు. పవన్‌కల్యాణ్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పవన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పవన్ క్షమాపణ చెప్పకుంటే ఫలితం చవిచూస్తారని వలంటీర్లు హెచ్చరించారు. కార్యక్రమంలో వలంటీర్లు రాజసింహారెడ్డి, ఖాజాహుసేన్, ఉసేన్‌బాష, ఉమర్ బాష, మధుమోహన్, రాజేశ్వరి, ఓబుళమ్మ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వలంటీర్లు

టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి

డోన్ టౌన్ : విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక టెక్నాలజీని అందిస్తుందని, సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు పాఠాలు బోధించాలని జిల్లా విద్యాధికారి సుధాకర్ రెడ్డి సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నాడు నేడు కింద జరుగుతున్న పనులను పరిశీలించి త్వరితగతిన నాణ్యతగా నిర్మించాలని సూచించారు. అనంతరం తరగతి గదుల్లో ఐఎఫ్‌పీ బోర్డ్స్ ఏర్పాటును పరిశీలించారు. అలాగే జగనన్న విద్యా కానుకకు సంబంధించిన వివరాలు అప్‌డేట్ చేయించాలని ఆదేశించారు. విద్యార్థుల



నాడు- నేడు పనులను పరిశీలిస్తున్న సుధాకర్ రెడ్డి

హాజరు శాతం, బడి బయట పిల్లల వివరాలపై ఆరా తీశారు. బడిఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓకు సూచించారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేస్తున్న నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి

బేతంచెర్ల: అర్హతే ప్రామాణికంగా కుల,మతాలు, పార్టీలు, వర్గాలకు అతీతంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ తెలిపారు. పట్టణంలో దుర్గాపేట, డ్రైవర్స్ కాలనీల్లో నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, కోట్ల మధు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి వారు కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని, విద్యుత్ స్తంభాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు ఏర్పాటు చేయించాలని, గృహ నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు మంజూరు చేయించాలని ఆయా కాలనీల ప్రజలు విన్నవించగా పరిష్కార చర్యలు చేపడుతామని వారు హామీ ఇచ్చారు. అనంతరం ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ ఎవ్వరి సిఫారసు లేకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మోడల్ నియోజకర్గంగా డోన్‌ను తీర్చిదిద్దేందుకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అంకితభావంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులుగూనినాగరాజు, శేఖరయ్య, భాస్కర్, మధు, నజీర్, రమేష్, తిరుమలేశ్వర్ రెడ్డి , మల్లికార్జున, నిరంజన్,నాగరాజు,ఎద్దులన్న, మురళి, సంధానీ, వేణుగోపాల్‌రెడ్డి, ఖాజా, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వరు పాల్గొన్నారు.

రక్తదానం ఎంతో గొప్పది

బనగానపల్లెరూరల్: ఆపదలో ఉన్న వ్యక్తులకు రక్తదానం చేయడం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరుడు, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో ఫ్రెండ్స్ బ్లెడ్ గ్రూప్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. కార్యక్రమానికి హాజరైన కాటసాని తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కరోనా సమయంలో ఎంతో మంది రక్తం అందక మృత్యువాత పడ్డారన్నారు. రక్తదానం చేసిన దాతలకు కాటసాని తిరుపాల్‌రెడ్డి ప్రశంశా పత్రం, సర్టిఫి



రక్తదాతకు సర్టిఫికెట్ అందజేస్తున్న కాటసాని తిరుపాల్‌రెడ్డి

కెట్ అందజేశారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ బ్లెడ్ గ్రూపు ప్రతినిధి షాషావలి, సభ్యులు ముజీబ్, సాయిరాం, శివ, సుదర్శన్, అత్తార్ ఆరిఫ్, జావీద్, నరేష్, దాదాపీర్,రామకృష్ణ, మహమ్మద్ పాల్గొన్నారు.

దొరపల్లెలో చోరీ

డోన్ టౌన్ : పట్టణ సమీపంలోని దొరపల్లె గ్రామంలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన సురేష్ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి మంగళవారం రాత్రి శ్రీశైలం వెళ్లారు. గమనించిన గుర్తు తెలియని దుంగలు తాళం పగుల గొట్టి రూ.50వేలతో పాటు జత కమ్మలు దోచుకెళ్లారని బంధువులు తెలిపారు. అదే వీధిలోని గుండాలు, శివ అనే ఇంటి తాళాలు పగలగొట్టడానికి విఫలయత్నం చేశారని గ్రామస్తులు తెలిపారు. శ్రీశైలం వెళ్లిన సురేష్ వచ్చాక పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బంధువులు తెలిపారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

డోన్ : సాంకేతిక సమస్యలతో సంక్షేమ పథకాలు అందని పేదల గుర్తింపు, ప్రజలకు అవసరమ్యే ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందజేస్తేందుకు ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సురక్ష కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ రంగన్న, కౌన్సిలర్ బుర్రు రమాదేవి పిలుపునిచ్చారు. స్థానిక ఏడవ సచివాలయం పరిధిలో 10, 11వ వార్డుల్లో సచివాలయాల ఇన్‌చార్జీ సతీష్, బుర్రు శ్రీధర్‌నాయుడు ఆధ్వర్యంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు కుల, ఆదాయ, మరణ తదితర ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో 12వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్



ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న కౌన్సిలర్ బుర్రు రమాదేవి

వడ్డె జనార్దన్, 7వ సచివాలయం అడ్మిన్ శివ, డేటా ప్రాసెసింగ్ అధికారి భాస్కర్, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్ మంజూరు చేయించండి

- జెడ్పీ చైర్మన్‌కు ప్రిన్సిపాల్ విన్నపం

కొలిమిగుండ్ల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే బాలికలకు ప్రత్యేకంగా హాస్టల్ మంజూరు చేయించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిని కోరారు. ఈ మేరకు బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్‌ను కలిసి సమస్యను విన్నవించారు. మండల కేంద్రం కొలిమిగుండ్లలోని కళాశాలకు గ్రామీణ ప్రాంతాల నుంచి చాలా మంది అమ్మాయిలు వస్తుంటారని, హాస్టల్ వసతి కల్పిస్తే విద్యార్థినుల సంఖ్య పెరుగుతుందని జెడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. హాస్టల్ వసతి లేనందున నంద్యాల, కర్నూలు తదితర ప్రాంతాల్లో చేరుతు



జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డికి సమస్యను వివరిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసులు

న్నారని వివరించారు. స్పందించిన జెడ్పీ చైర్మన్ ఇప్పటికే విషయాన్ని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీకి విన్నవించామని గుర్తు చేశారు. మరోమారు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని జెడ్పీ చైర్మన్ హామీ ఇచ్చారు.

పట్టణ సీఐగా ప్రవీణ్‌కుమార్



డోన్ టౌన్ : పట్టణ పోలీసు స్టేషన్ సీఐగా ప్రవీణ్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పని చేస్తున్న శేషయ్యను ఉన్నతాధికారులు వీఆర్‌కు పంపగా హైదరాబాద్‌లో ఏపీ ఇంటలిజెన్స్ విభాగంలో సీఐగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్‌కుమార్ ఇక్కడికి బదిలీ చేశారు.

రూరల్ ఎస్‌ఐగా సుధాకర్ రెడ్డి



డోన్ రూరల్ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న సురేష్‌ను సిరివెళ్లకు బదిలీ అవ్వగా ఆయన స్థానంలో పాణ్యంలో విధులు నిర్వర్తిస్తున్న సుధాకర్ రెడ్డిని ఉన్నతాధికారులు నియమించారు. ఈ మేరకు బుధవారం సుధాకర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

పీఆర్‌సీ ఏర్పాటు హర్షణీయం

కోవెలకుంట్ల: ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 12వ పీఆర్‌సీ సంఘాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని ఒప్పంద అధ్యాపకుల సంఘం జిల్లా ఆర్థిక కార్యదర్శి అబ్దుల్ జబ్బార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒప్పంద అధ్యాపకులకు న్యాయం చేకూర్చేందుకు ఐఏఎస్ అధికారి మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఒప్పంద ఉద్యోగులు, అధ్యాపకులకు పీఆర్‌సీ ఫలాలు అందాలని కమిటీ వేయడం శుభ పరిణామన్నారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్ : పట్టణంలోని తారకరామనగర్‌లో ఉన్న పెట్రోల్ బంక్ నుంచి కంభాలపాడు బైపాస్ వరకు పాత విద్యుత్ స్తంబాల మార్పు పనుల కారణంగా గురు, శుక్రవారల్లో కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వరరెడ్డి బుధవారం రాత్రి తెలిపారు. రెండు రోజుల పాటు తారకరామ నగర్‌లో ఉదయం 10 నుంచి సాయిత్రం 5గంటల వరకు, అలాగే కొండపేట శేగు టాకీస్ నుంచి మాజీ సర్పంచ్ కేశవయ్యగౌడ్ వీధి వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 3గంటల వరకు కరెంటు ఉండదని ఆయన తెలిపారు.

నర్సరీలకు లైసెన్సు తప్పనిసరి

ప్యాపిలి: నర్సరి నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని ఉద్యానశాఖ జిల్లా అధికారి నాగరాజు సూచించారు. మండల కేంద్రం ప్యాపిలి, వెంగళాంపల్లి గ్రామాల్లోని నర్సరీలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల ద్వారా రైతులకు నాణ్యమైన నారును ఇవ్వాలన్నారు. నారు కొనుగోలు, విక్రయాలు, విత్తనాల కొనుగోలు, నర్సరీ నిర్వహణ రిజిస్టర్లు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. నారు కొనుగోలు చేసిన రైతులకు లైసెన్సు



నారును పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారి

నంబర్‌తో కూడిన బిల్లులు ఇవ్వాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారిణి కళ్యాణి, టెక్నికల్ సిబ్బంది హరినాథ్ పాల్గొన్నారు.

ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి

బనగానపల్లెరూరల్: విద్యార్థులు ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే)గృహ విజ్ఞాన శాస్త్రవేత్త లక్ష్మీప్రియ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రామలక్ష్మీ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీప్రియ మాట్లాడుతూ హోటల్స్, స్టాల్స్‌లో లభించే ఫాస్ట్ ఫుడ్ పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతాయన్నారు. మన ఇళ్లలో జొ



మాట్లాడుతున్న శాస్త్రవేత్త లక్ష్మీప్రియ

న్నలు, రాగులు, సజ్జలు తదితర చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. చిరుధాన్యాల ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు.

రైల్వే ప్రయాణికుడికి అస్వస్థత !

- పట్టించుకోని అధికారులు
- స్పందించిన పట్టణ యువకులు
- డోన్ ఆసుపత్రికి తరలింపు

డోన్ టౌన్ : కలకత్తలోని దాక్షిన్‌దినేష్‌పూర్ చెందిన ఓ రైల్వే ప్రయాణికుడు తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. స్థానిక యువకులు స్పందించి ఆ ప్రయాణికుడిని ఆసుపత్రిలో చేర్పించారు. ప్రత్యక్ష్య సాక్షుల వివరాలు ఇలా ఉన్నాయి. దాక్షిన్‌దినేష్ పూర్ చెందిన యువకులు రాహుల్, హజీర్ రెహమాన్ బ్రతుకుదెరువు కోసం గోవాకు ట్రైన్ నంబర్ 18047లో బయలుదేరారు. అకస్మాత్తుగా రాహుల్‌కు తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. ఉదయం దాదాపు 6.35గంటలకు డోన్ రైల్వే స్టేషన్‌కు ట్రైన్ చేరుకోగానే స్నేహితులు రైలు దిగి వైద్యం కోసం ఎక్కడికి వెళ్లాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడ్డాడు. రైల్వే సిబ్బంది, పోలీసులను సమాచారం అడిగినా స్పందించలేదు. అయోమయంలో ఉన్న వారిని గమనించిన మార్నింగ్ వాక్‌కు వచ్చిన పట్టణ యువకులు వెంటనే స్పందించి 108 వాహనంకు సమాచారం ఇచ్చారు. డోన్‌కు చెందిన వాహనం అందుబాటులో లేక పోవడంతో వెల్దుర్తి నుంచి 108 వాహనం వచ్చి కలకత్త అస్వస్థకు గురైన వ్యక్తిని యువత సహాయంతో రైల్వే ట్రాక్‌కు దాటుకుంటూ డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్సల అనం



అస్వస్థతకు గురైన ప్రయాణికుడిని వైద్యం కోసం తరలిస్తున్న స్థానికులు

తరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో రాహుల్



అస్వస్థతకు గురైన రాహుల్

చికిత్సలు పొందదుతున్నట్లు స్నేహితుడు హజీర్ రెహమాన్ ఫోన్ ద్వారా తెలిపారు. రైల్వే అధికారులు, ముఖ్యంగా రైల్వే ఆసుపత్రి డాక్టర్లు సేవలు చాలా అధ్వానంగా ఉన్నాయని ప్రయాణికులు, ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ప్రాణాపాయ స్థితిలోనూ కనీసం స్పందించని రైల్వే అధికారుల తీరును తప్పుబట్టారు.

దివ్యాంగుడి కుటుంబానికి అండగా...

ఈ చిత్రంలో పింఛన్ అందుకుంటున్న దివ్యాంగుడి పేరు రమణారెడ్డి. కొలిమిగుండ్ల మండల రాఘవరాజుపల్లె స్వగ్రామం. వృద్ధురాలైన తల్లి సావిత్రమ్మ తప్పా ఎవరూ లేరు. పింఛన్లే వీరి జీవనాధారం. కరోనా కష్ట కాలంలో వీరి పరిస్థితి దారుణం. వలంటీర్ రామ్మోహన్‌రెడ్డి వీరికి అండగా నిలిచాడు. కుటుంబ సభ్యుడిగా మెలుగుతూ ప్రతి అవసరాన్ని తీర్చాడు. పింఛన్ అందజేయడంతోపాటు నిత్యావసర సరుకులు అందజేస్తూ ప్రతి అవసరాన్ని తీర్చాడు. దీంతో వారి మధ్య బంధం మరింత పెరిగింది. నేటికీ దివ్యాంగుడు బయటకు వెళ్లాలంటే వలంటీరే తన బైక్‌పై తీసుకెళ్తూ సాయం చేస్తుంటాడు.



దివ్యాంగుడు రమణారెడ్డికి పింఛన్ అందిస్తున్న వలంటీర్ రామ్మోహన్‌రెడ్డి(ఫైల్)

జగనన్న ఇచ్చిన తమ్ముడు..

వలంటీర్ల సేవలు అందరికీ అందుతున్నాయి. ప్రత్యక్షంగా.. పరోక్షంగా ప్రతిఒక్కరూ వీరి సేవలు పొందుతూనే ఉన్నారు. ప్రత్యేకించి వలంటీర్లు కరోనా కష్టకాలంలో అందజేసిన సేవలు వెలకట్టలేనివి. నా వరకు వలంటీర్ రామ్మోహన్‌రెడ్డి సీఎం జగనన్న ఇచ్చి తమ్ముడే. కరోనా సమయంలో నా కుటుంబానికి అన్నివిధాలుగా అండగా నిలిచి చూపిన అభిమానం ఎప్పటికీ మరువలేనిది. ఇప్పటికీ నాకు ఏ పనికావాలన్నా...బయటకు వెళ్లాల్సి వచ్చినా బైక్‌పై తీసుకెళ్తూ సాయపడుతూనే ఉన్నాడు. వలంటీర్ల సేవలను కించపరిస్తే నా దృష్టిలో నేరంతో సమానం.

– రమణారెడ్డి, రాఘవరాజుపల్లె, కొలిమిగుండ్ల మండలం

ఇంటింటికీ కూరగాయల పంపిణీ

ఈ చిత్రంలో కూరగాయలు పంపిణీ చేస్తున్న వలంటీర్ పేరు రామాంజనేయులు. మండల పరిధిలోని పలుకూరు గ్రామంలో కరోనా సమయంలో గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు పారిశ్రామికవేత్తలు ఎస్ వెంకట్రామిరెడ్డి, దస్తగిరిరెడ్డి ఆర్థిక సాయంతో ఇంటింటికీ కూరగాయాలు పంపిణీ చేసి అండగా నిలిచాడు. కరోనా మహమ్మారి మూలంగా ఇబ్బందులు పడుతున్న వారికి అన్నివిధాల సేవలందించడంతోపాటు బాధితులను ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ మనోధైర్యాన్ని నింపాడు. ఈ వలంటీర్ చేసిన సేవలను ఇప్పటికీ కొనియాడుతున్నారు ఆ గ్రామ ఎనిమిదవ వార్డు ప్రజలు.



కూరగాయాలను పంపిణీ చేస్తున్న వలంటీర్ కె.రామాంజనేయులు (ఫైల్)

వలంటీర్ల సేవలు అమూల్యమైనవి ..



వలంటీర్ల సేవలు అమూల్యమైనవి. ప్రత్యేకించి కరోనా సమయంలో వారు అందజేసిన సేవలు గురించి ఎంత చెప్పినా తక్కువే. బంధువులు సైతం కనీసం చూడడానికి రానిపరిస్థితుల్లో అండగా నిలబడింది వలంటీర్లే. కష్టకాలంలో తలుపుతట్టి సేవలందించిన తీరు ఎవ్వరూ మరిచిపోలేదు. ఆ సమయంలో మా కుటుంబానికి వలంటీర్ రామాంజనేయులు అన్నివిధాలుగా అండగా నిలిచాడు. వారి సేవలను వ్యక్తిగతంగా అభినందచకపోయినా... కించపరచడం సంస్కారం కాదు.

– కె.వెంకటేష్, పలుకూరు

చేపల చెరువు వేలంలో రూ.7లక్షల ఆదాయం

డోన్ టౌన్ : మండల పరిధిలోని ఉడుములపాడు గ్రామ చెరువులో చేపలు పెంచుకునేందుకు బుధవారం సర్పంచ్ ఉప్పరి రాధమ్మ, ఉప సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సుమిత్రమ్మ ఆధ్వర్యంలో అధికారులు వేలం పాటలు నిర్వహించారు. ఈడిగ కృష్ణమూర్తి(హోటల్ కిట్టు)అత్యధికంగా రూ.7, 01,100 పాట పాడి వేలం దక్కించుకున్నారు. గతేడాది ఇదే చెరువుకు రూ. రూ.4.60లక్షల రాగా, ప్రస్తుతం రూ.7లక్షల ఆదాయం వచ్చినట్లు ఈఓఆర్డీ వర ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఉప్పరి రామాంజనేయులు, మధు సూధనరెడ్డి, నడిపి, నాగేంద్ర, చంద్రశేఖర్, నాగభూషణం, గోరంట్ల, నాగమద్ది, సుధాకర్, శ్రీనివాసులు, ప్రసాద్ పాల్గొన్నారు.



వేలం పాటలు నిర్వహిస్తున్న దృశ్యం

17న శ్రీ చౌడేశ్వరిదేవి జయంత్యుత్సవం



బనగానపల్లె: మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి జయంత్యుత్సవం ఈ నెల 17న ఘనంగా నిర్వహిస్తునట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి రామానుజన్ బుధవారం తెలిపారు. 17న ఉదయం 5 గంటలకు ప్రాతకాల పూజ, మహామంగళహారతి, గణపతి పూజ, చండీహోమం, అభిషేకం, సహస్రనామార్చన, మధ్యాహ్నం నివేదన హారతి, తీర్థప్రసాదవితరణ ఉంటుందన్నారు. అదేవిధంగా సాయంత్రం పల్లకీ సేవ, సహస్రదీపాలంకరణ, రాత్రి మహా మంగళహారతి, మహా మంత్ర పుష్పం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఈఓ సూచించారు.

నేడు జగనన్న సురక్ష

కోవెలకుంట్ల: మండలంలోని కలుగొట్ల గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాధిక తెలిపారు. అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వర్తించని కుటుంబాలకు పథకాలు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం అమలు చేస్తోందని, పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జగనన్న సురక్షలో 11 రకాల సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

లింగందిన్నె గ్రామంలో....

సంజామల: మండల పరిధిలోని ఆర్.లింగందిన్నె సచివాలయ ఆవరణలో గురువారం జగనన్న సురక్ష సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాగకుమార్ తెలిపారు. అర్హత ఉండి ఇంకా ప్రభుత్వ పథకాలు అందని పేదల గుర్తింపుతోపాటు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డులో మార్పులు తదితర 11రకాల ప్రభుత్వ సేవలను సంబంధించి వివరాలు పరిశీలించి వెంటనే సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. సచివాలయ పరిధిలోని గ్రామాలు ప్రజలు సద్వినియెగం చేసుకోవాలని సూచించారు.